నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

సీఎం రిలీఫండ్ చెక్కు పంపిణీ

బాన్సువాడ రూరల్ 28 ప్రభాతవార్త

బోర్లం గ్రామానికి చెందిన గడ్డం సాయాగౌడ్‌కి మంజురైనా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు 25 000. రూ లు లబ్ధిదారునికి. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్. నెర్రె నర్సింలు, బాన్సువాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్. కే శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్. మంద శ్రీనివాస్, %దీ=వా% మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు. సయ్యద్ జలీల్, ఆత్మ కమిటీ డైరెక్టర్. మన్నె చిన్న సాయిలు, మండల ఎస్సి సెల్ కార్యదర్శి. డాక్టర్ సాయిలు, బోర్లం క్యాంపు ఉపసర్పంచ్. కొండ సాయిలుపాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీపీ

బాన్సువాడ రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

బాన్సువాడ మండలం, తాడకొల్ గ్రామ పంచాయితీ ఎస్సీ కాలనీ లోని అంగన్వాడీ కేంద్రం ను బాన్సువాడ ఏంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీమతి పద్మా గోపాల్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం కు వచ్చే గర్భిణీలు, బాలింతలను, చిన్న పిల్లలను అడిగి భోజనం వసతి సదుపాయల గురించి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కేంద్రంకు వచ్చే వారికి ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం పోష్టిక ఆహారం ఇవ్వాలని, గర్భిణీలు ఇక్కడ అందించె ఆహారం తిని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వలను సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోకి వచ్చే వారితో కలిసి ప్రజప్రతినిధులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచ్ శ్రీమతి కుమ్మరి రాజమణి రాజు, మాజీ సర్పంచ్ గంగుల గంగారాం , ఎంపిటిసి శ్రీమతి ఇందిరా రాజు, గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రశాంతి, గ్రామ పార్టీ అధ్యక్షులు లక్ష్మాగౌడ్, వార్డ్ మెంబర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

సదాశివనగర్ ప్రభాతవార్త, డిసెంబర్ 28

స్వామియే శరణమయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఉత్తునూరు మారు మోగింది. సదాశివ నగర్ మండలంలోని ఉత్తునూరు గ్రామంలో మంగళవారం పార్శి మెడికల్ రాజు ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామివారిని ఖండెరాయ ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా ఆరెట్టు అయ్యప్ప నామస్మరణతో భక్తి పాటలతో శోభయాత్ర భారీ ఎత్తున నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయాన్ని రంగు రంగు పూలతో సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమంలో 400 మంది అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి అయ్యప్ప ఆలయ పంతులు కన్నయ్య మెట్ల పూజ అయ్యప్ప స్వాములతో భక్తులతో పూజ నిర్వహించారు. పార్శి శ్రీధర్ గురు స్వామి, సదాశివనగర్ గురుస్వామి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రైతు ఖాతాల్లో రైతుబంధు జమా

రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 28 :

ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు ను రైతు ఖాతాల్లో బుధవారం జమ చేసింది. ప్రభాత వార్త పత్రికలో ప్రచురితమైన రైతుబంధు కోసం రైతన్నల నిరీక్షణ అనే కథనం కి స్పందన. తెలంగాణ రాష్ట్రం తపాటు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో రైతులకు యాసంగి పంటకు రైతుబంధు రాక , అనేక ఇబ్బందులు పడుతూ, పెట్టుబడి లేక, అప్పులు చేసి పంటలను వేసేందుకు రైతాంగం సిద్ధం కావడంతో వారి కష్టాలను గుర్తించి కథనం రాయడంతో, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యాసంగి పంటకు పెట్టుబడి సహాయాన్ని విడుదల చేసి రైతు ఖాతాల్లో జమ చేయడంతో రైతుల్లో ఆనందం వెల్లువిరిసింది. డిసెంబర్ 28 నుండి జనవరిలోని సంక్రాంతి వరకు పూర్తి మొత్తంలో రైతులకు రైతుబంధు అందిస్తామని ప్రభుత్వం పేర్కొంది. మొదటి గా ఎకరంలోపు రైతులకు పెట్టుబడి సహాయాన్ని బుధవారం ఖాతాలలో జమ చేసింది. యాసంగి పంటకు పెట్టుబడి సహాయం రైతులకు రావడంతో వారిలో చిరునవ్వులు వెల్లువిరిశాయి.

మధ్యాహ్న భోజనం ఏర్పాటుపై అధికారుల సమావేశం

రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 28 :

రెంజల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం లేక, విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకుంటూ మధ్యాహ్న భోజనాన్ని తింటున్న సంఘటన చోటు చేసుకుంటూనే ఉంటుంది. మధ్యాహ్న భోజనం ఏర్పాటుపై బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో అధికారులు సమావేశాన్ని నిర్వహించి, విద్యార్థులకు మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో భోజనాన్ని అందించాలని మహిళా సమైక్య సభ్యురాలతో సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు ఏజెన్సీ నిర్వాహకులు ముందుకు రాకపోవడంతో, విద్యార్థులు పస్తులు ఉంటూ, ఇంటి నుంచి భోజనం తెచ్చుకుంటూ కాలాన్ని ఎల్లా తీస్తున్నారు. మంగళవారం మహిళా సమైక్య సభ్యులతో ఒకరోజు మధ్యాహ్న భోజనం అందించినప్పటికీ దానిపై కూడా రాజకీయ ఒత్తిళ్లు రావడంతో, వారు కూడా చేతులెత్తేశారు. దీనిపై అధికారులు మహిళా సమైక్య సభ్యులతో కలిసి మాట్లాడి విద్యార్థులకు భోజనం అందించేందుకు గ్రామ మహిళా సమాఖ్య సభ్యురాళ్లతో మాట్లాడి ఏజెన్సీ ఏర్పాటుకు ముందుకు స్వచ్ఛందంగా వచ్చి విద్యార్థులకు బోధనాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఏపీఎం చిన్నయ్య, సర్పంచ్ రమేష్ కుమార్, ఎంపీ ఓ గౌసుద్దీన్ ,సూపర్డెంట్ శ్రీనివాస్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి, గ్రామ మహిళల సమైక్య అధ్యక్షురాలు పాల్గొన్నారు.

జెడ్పి సర్వసభ్య సమావేశంలో గలమెత్తిన జెడ్పిటిసి

రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 28 :

రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని మరియు కళాశాలలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలంటూ జడ్పిటిసి మేక విజయ సర్వసభ్య సమావేశంలో మాట్లాడి, అధికారులకు సమస్యలను తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జెడ్పి సర్వసభ్య సమావేశంలో జెడ్పిటిసి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల విద్యార్థులు పడుతున్నటువంటి అవస్థలను, సమస్యలను పై ఆమె మాట్లాడారు. ప్రభుత్వ స్థలంలో ఉన్నటువంటి 340 సర్వే నెంబర్లు బోరు మోటర్ నుండి గతంలో నీరు పాఠశాలకు అందించే వారు, దానిని అక్రమార్కులు స్వాధీనం చేసుకొని నీటిని ఇవ్వకపోవడంతో ,విద్యార్థులకు త్రాగునీటి సమస్య ఎదురవుతుందని, ఆ బోర్ నుండి నీటిని పాఠశాలకు అందించాలని ఆమె అధికారులకు తెలిపారు. ఆర్టీసీ అధికారులు కూడా స్పందించి విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళలో సరైన సమయంలో వారి అనుకూలంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు ఆమె విన్నవించారు. బోధన్ ఆర్టీసీ బస్సు రెంజల్ వరకు వస్తుంది, దానిని మోడల్ స్కూల్ మీదుగా కందకుర్తి వరకు నడిపించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. విద్యార్థులకు సాయంత్రమేనలో సమయపాలన బస్సు లేకపోవడంతో రాత్రి వరకు వేచి ఉండవలసిన పరిస్థితి ఎదుర్కొంటుందని, దీనిపై అధికారులు నాయకులు స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

డ్రెస్సింగ్ రూమ్ కోసం ప్రత్యేక నిధులు మంజూరు

బాల్కొండ, ప్రభాతవార్త

రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గారి సహకారంతోనే బాల్కొండ మండల కేంద్రంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బాల్కొండ బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.మండల కేంద్రంలో యాదవ సంఘ భవన నిర్మాణ పనులకు మరియు జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో డ్రెస్సింగ్ రూమ్ (క్రీడాకారులు దుస్తులు మార్చుకునే గది) నిర్మాణం కోసం బుధవారం బాల్కొండ ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, ఎంపిడిఓ సంతోష్ కుమార్,మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,వైస్ ఎంపిపి శ్రీకాంత్ యాదవ్,సర్పంచి భూస సునీత, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేసి వారు మాట్లాడారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకొని బాల్కొండ యాదవ సంఘ భవన నిర్మాణం కోసం రూ5లక్షలు,అలాగే క్రీడా కారుల కోసం డ్రెస్సింగ్ రూమ్ ఏర్పాటు కోసం రూ4 లక్షలు మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గారి సారధ్యంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి కృషితో క్రీడాకారులు కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయడం సంతోషకరమని అన్నారు,మంత్రి ప్రశాంత్ రెడ్డి క్రీడాకారులకు మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని అన్నారు.అలాగే అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యమాలు జరుగుతున్నాయని,ఈరోజు మండల కేంద్రంలో రూ4 లక్షల వ్యయంతో యాదవ సంఘ భవన నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందని వారు తెలిపారు,బాల్కొండ మండల కేంద్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగాయని,గతంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో సభావేదిక (స్టేజీ) ఏర్పాటు చేశారని వారు గుర్తుచేశారు, క్రీడాకారులు కోసం డ్రెస్సింగ్ రూమ్ మంజూరు చేయడం అభినంద నీయమని వారు అన్నారు.బాల్కొండ మండల కేంద్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తీ అయ్యయని రోడ్లు విస్తరణ,సెంట్రల్ లైటింగ్,సీసీ రోడ్లు, మురికి కాలువలు,కుల సంఘాల భవన నిర్మాణాలు ఇంకా అనేక అభివృద్ధి పనులు జరిగాయని వారు తెలిపారు.బాల్కొండ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి ప్రశాంత్ రెడ్డి గారికి రుణపడి ఉంటామని బాల్కొండ క్రీడాకారులు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మామిడి రాకేష్,కన్న పోశెట్టి,అనుగుల రాంరాజ్ గౌడ్,మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,రైతుబందు మండల కో-ఆర్డినేటర్ నాగులపల్లీ రాజేశ్వర్,రైతు బంధు జిల్లా సభ్యులు ఆకుల నరేందర్,ఉపసర్పంచి షేక్ వాహబ్,గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్,సొసైటీ వైస్ చైర్మన్ వేంపల్లి పెద్ద బాల్ రాజేశ్వర్,సొసైటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ గౌడ్,వేల్పూర్ మార్కెట్ కమిటీ సయ్యద్ మాజారోద్దీన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ ఇఫ్తకరొద్దిన్,వార్డు సభ్యులు గాండ్ల రాజేష్, పంచాయితీ కార్యదర్శి నల్లగంటి నర్సయ్య,మండల నాయకులు తోపారం గంగాధర్,జంగం రాజేశ్వర్,మహమ్మద్ అన్వర్,అర్కరి కిషన్,షేక్ అరిఫ్,మహమ్మద్ ఆరిఫ్,కాల గంగారాం,బల్కరి చంద్రకళ,తెడ్డు చక్రి,పంచాయతీ రాజ్ అధికారులు,మహేందర్ రెడ్డి షరీఫ్,రవి,గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిప్పేర అశోక్,సభ్యులు,గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

కామారెడ్డి ప్రభాతవార్త డిసెంబర్ 28

కామారెడ్డి జిల్లా బిబీపేట్ మండల కేంద్రానికి చెందిన గాడి లలితకు అనీమియా తో బాధపడుతుండడంతో వారికి కావాల్సిన ఓ పాజిటివ్ రక్తాన్ని మంగళవారం వి.టి ఠాకూర్ రక్తనిధి కేంద్రంలో రాజంపేట రెడ్ క్రాస్ మండల వైస్ చైర్మన్ ప్రసాద్ సహకారంతో అందజేయడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర రక్తదాతల సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, డాక్టర్ వేద ప్రకాష్ లు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే వ్యక్తి ప్రాణాలను కాపాడడమే అన్నారు.రక్తదానం చేయడం వల్ల 90 శాతం గుండెపోటు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వివిధ సర్వేల ద్వారా జరిపిన ఫలితాల ద్వారా తెలిసిందన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసు కలిగిన యువతీ యువకులు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ డివిజన్ చైర్మన్ జమీల్, టెక్నీషియన్ చందన్,యేసు గౌడ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

కామారెడ్డి ప్రభతావార్త, డిసెంబర్ 28

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్లూరు ఎల్లారెడ్డి శివారులోని ఇల్చిపూర్ శివారులో ఉన్న వ్యవసాయ భూముల్లో నుండి ఇండస్ట్రియల్ జోన్‌ని తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ తీర్మానలు రైతుల పొట్ట కొట్టె విధంగా ఉండవద్దని, రైతుల ప్రక్షాళన ఉండాలని కోరారు.పాలకవర్గం, ఎంపీటీసీలు తీర్మానం చేసిన కాపీని మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జానకి జనార్ధన్, ఉప సర్పంచ్ లక్ష్మీపతి, ఎంపీటీసీలు ఎడ్ల రేణుక నర్సింలు,సంకరి లక్ష్మిలింగం, వార్డ్ మెంబర్లు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి,అశోక్, రాజయ్య, నర్సింలు, యూనిస్, అనూష సాగర్, దికొండ రోజా శ్రీధర్ లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

బాన్సువాడ డిసెంబర్ 28 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యమని బుధవారం బాన్సువాడ ఎంపీపీ దొడ్ల నీరజ వెంకట్రామిరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గౌ" శ్రీ" పోచారం శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు బాన్సువాడ మండలం, తాడకొల్ గ్రామ శివారు ప్రాంతంలోని ఎర్ర మన్ను కుచ్చ లో పోయిన వారం బాన్సువాడ ఏంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి గారు ఎర్ర మన్ను కుచ్చ పరిధిలో సొంత ఇండ్లు లేని వారి గురించి, సొంత స్థలాలు లేని వారి గురించి, ఏరియా లో డ్రెయిన్లు నిర్మాణం గురించి, రోడ్ల నిర్మాణం గురించి స్వతాహగ సర్వే నిర్వహిస్తూ కాలనీ ప్రజలను అడుగుతూ వివరాలను సేకరించడం జరిగింది. అందులో భాగంగా బాన్సువాడ ఎంపిపి మంచినీటి సౌకర్యం లేని ప్రాంతాలలో నీటి, మరియు ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ఈరోజు పరిశీలన చేశారు, తొందరగా పనులు ప్రారంభించి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని ఎంపిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచ్ శ్రీమతి కుమ్మరి రాజమణి రాజు, సభాపతి వ్యక్తిగత సహాయకులు భగవాన్ రెడ్డి, మిషన్ భగీరథ డీఈ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గంగుల గంగారాం , ఎంపిటిసి శ్రీమతి ఇందిరా రాజు , బాన్సువాడ మండలం పరిధిలోని గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రశాంతి, వార్డ్ మెంబర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని అమలు చేయాలి

సిరికొండ, ప్రభాతవార్త

స్వామినాథన్ కమిషన్ సిఫారసులో భాగంగా కనీసం మద్దతు ధర గ్యారెంటీచట్టం, రైతులకున్న అన్ని రకాల అప్పుల రద్దు, 60 సంవత్సరాలు వయసున్న ప్రతి రైతుకు ఐదువేల పెన్షన్ ఇవ్వాలని, ఏఐ పి కే ఎస్ జిల్లా నాయకులు బి. బాబన్న డిమాండ్ చేశారు. బుధవారం రోజున వారు స్థానిక తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. రైతు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర, గ్యారెంటీ చట్టాన్ని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులో భాగంగా రైతు పండించిన అన్ని పంటలకు, పెట్టిన పెట్టుబడులకు, 50% కలిపి ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఉత్తరాది రాష్ట్రాలలో వేలాది మందిరైతులతో, హర్యానలోని జిందా పట్నంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపుతుందని తెలిపారు. అంతేకాక ఏప్రిల్ మాసంలో చలో పార్లమెంటు పిలుపు ఉంటుందని ఎస్కేఎమ్ ఇచ్చినపిలుపు విజయవంతం చేయాలని ఏ ఐపీకేఎస్ రైతాంగానికి విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. మరో వైపు కేంద్రం, రాష్ట్రాలు ఒకరి మీద ఒకరు విమర్శలతోనే కాలం గడుపుతూ రైతాంగానికి ఒరగబెట్టింది ఏం లేదని గుర్తు చేశారు.రైతులకు ఉన్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని,60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు 5000 రూపాయలు నెలకు పెన్షన్ ఇవ్వాలని, కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం.సాయ రెడ్డి, మల్కిలింబాద్రి, అనీష్ కిషోర్, కట్ట రాములు,గ్యామా గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను తొందరగా పూర్తి చేయాలి

సిరికొండ, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు. బుధవారం రోజున మండలంలోని సిరికొండ పెద్దవాల్గొట్, గడ్కోల్ గ్రామాలను ఆకస్మికంగా సందర్శించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులు వేగవంతంగా చేస్తున్నారా లేదా అని పర్యవేక్షించి, పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీలో గుర్తించిన పనులను, అసంపూర్తిగా ఉంచవద్దని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ కి ఆదేశించారు. ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మనఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు ఎన్నమ్ రాజారెడ్డి, గద్దల

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జెడ్పి సమావేశంలో ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి

ప్రభాతవార్త – నిజామాబాద్

వివిధ వర్గాల వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బుధవారం జెడ్పి ఛైర్మన్ విట్ఠల్ రావు అధ్యక్షతన జెడ్పి మీటింగ్ హాల్‌లో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారీగా అజెండా అంశాలపై చర్చించారు. ఆర్టీసీ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి సారిగా జెడ్పి సమావేశానికి హాజరైన సందర్భంగా ఆ సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కు, జిల్లాలో మూడేళ్ళ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని జెడ్పి చైర్మన్, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ, జిల్లా పరిషత్‌తో తనకు విడదీయరాని అను బంధం ఉందని గుర్తు చేసుకున్నారు. రెండు పర్యాయాలు ఎంపీపీగా, నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గడిచిన 30 సంవత్సరాల నుండి జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరవుతున్నానని తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీ చైర్మన్ హోదాలో సమావేశంలో పాల్గొనడం కొత్త అనుభూతికి లోను చేసిందన్నారు. ఆర్టీసీ చైర్మన్ గా తన సొంత జిల్లాకు అవసరమైన కొత్త బస్సులతో పాటు బస్టాండ్ ల మరమ్మత్తులు, ప్రహరీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సిబ్బంది సహ కారంతో ఆర్టీసీ సంస్థ నష్టాలను కొంతవరకు తగ్గించుకోగలిగామని, ప్రజలు కూడా ఆర్టీసీ బస్సులను ఆదరిస్తూ సంస్థ మనుగడకు తోడ్పా టును అందించాలని చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు. నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీకి ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ప్రభుత్వం బడ్జెట్లో 1500 కోట్ల రూపాయలను కేటాయిస్తూ ఆదుకుంటోందని ఈ సందర్భంగా సీఎంకు కృతజ్ఞతలు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 2025 నాటికి రాష్ట్రంలో కాలుష్య నియంత్రణ దిశగా 3000 వరకు ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. తిరుమల ప్రత్యేక దర్శనం టికెట్ల సదు పాయంతో భక్తుల సౌకర్యార్థం రాష్ట్రం నుండి సుమారు 30 బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయని వివరించారు. తిరుపతి, షిరిడి, బెంగళూరు చత్తీస్గడ్ తదితర క్షేత్రాలకు కూడా ప్రత్యేక బస్సులను నడిఎ స్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాకు త్వరలోనే 40 వరకు కొత్త బస్సు లను కేటాయించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారులకు ఆనుకుని స్థలాలు కలిగి ఉన్న బస్టాండ్లలో వాణిజ్య సము

దాయాల నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సరిపోనందున, దాని స్థానంలో రైల్వే స్టేషన్ కు చేరువలో మరి ంత ఎక్కువ విస్తీర్ణంలో అన్ని వసతులతో కూడిన నూతన ప్రయాణ ప్రాంగణాన్ని నిర్మించేందుకు ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు అందిం చామని తెలిపారు. కొత్త బస్టాండ్ ఏర్పాటైతే ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కాగా, లాభదాయకమైన ఆయిల్ పాం పంట సాగును ప్రోత్సహించాలని, రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. కోవిడ్ కొత్త వేరియంట్ వ్యాప్తిపై ఆందోళన నెలకొంటున్న నేపథ్యంలో ఆసుపత్రుల్లో ముంద స్తుగానే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు హితవు పలికారు. అనంతరం కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ, వివిధ వర్గాల ప్రజలకు లబ్ది చేకూర్చేలా ప్రభుత్వం వచ్చే సంక్రాంతి పండుగ నాటి నుండి పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయ నుందని అన్నారు. రైతు బంధు కింద జిల్లా రైతాంగానికి ఎకరాకు ఐదు వేల చొప్పున ఇప్పటివరకు 2122 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. మరో 273 కోట్ల రూపాయల నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నామని కలెక్టర్ వివరించారు. కాగా, జనవరి 18 నుండి జిల్లాలో 70 బృందాలతో అన్ని ఆవాస ప్రాంతాల్లో కంటి వెలుగు కార్యక్రమం కింద నేత్ర పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అంద జేయడం జరుగుతుందని తెలిపారు. మన ఊరు – మన బడి కింద ప్రతి మండలంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ పూర్తిచేసి ప్రారంభోత్సవాలు జరిపేలా చర్యలు తీసు కుంటున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 6800 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, ఇప్పటికే వాటిలో కొన్ని లబ్ధిదారులకు కేటా యించామని కలెక్టర్ వివరించారు. మిగతా రెండు పడక గదుల ఇళ్లను సంక్రాంతి సందర్భంగా అర్హులైన వారికి అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దళిత బంధు మలి విడత కార్యక్రమాన్ని సైతం ప్రభుత్వం అమలు చేయనుందని సూచించారు. ఈ సంక్షేమ కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారందరికీ లబ్ది చేకూరేలా చూ డాలని కలెక్టర్ జెడ్పి సభ్యులను కోరారు. కాగా, ఎరువులు, క్రిమి సంహారక మందుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని శాసన మండలి సభ్యులు వి.గంగాధర్ గౌడ్ జిల్లా యంత్రాంగాన్ని కోరారు. అలాగే, అర్హులైన గౌడ కులస్తులకు టీ.ఎఫ్. టీ లైసెన్సులు త్వరితగతిన మంజూరయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో పలువురు సభ్యులు ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ స్పందిస్తూ, అర్హులకు ఆసరా పెన్షన్లు అందించేలా చొరవ చూపుతామని, అభివృద్ధి పనులకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత ప్రజాప్రతినిధులకు ముందుగానే తెలియ జేయాల్సిందిగా అధికారులను ఆదేశిస్తామని అన్నారు. వ్యవసాయ పంట ఉత్పత్తులను ఆరబెట్టుకునేందుకు రైతులు నిర్మించుకునే కల్లాలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు సమకూర్చాలని జెడ్పి చైర్మన్ సమావేశంలో తీర్మానాన్ని ప్రతిపాదించగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఐడీసీఎంఎస్ ఛైర్మన్ మోహన్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్, జెడ్పి సీఈఓ గోవింద్, డీ ఎఫ్ ఓ వికాస్ మీనా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

ప్రభాతవార్త,ఇందల్వాయి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్స్,పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో రాములు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామాలలో జరుగుతున్న పనుల పైన పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో విలేజ్ పార్క్, వైకుంఠధామాలు, నర్సరీ, ఏవెన్యూ ప్లాంటేషన్, హరితవనాలు, పనులను నాణ్యతతో చేయించి ఆదర్శంగా నిలవాలని సూచించారు.నిర్లక్ష్యం చేసిన వారిపైన ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో కూలీల సంఖ్య పెంచి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఇంచార్జ్ ఏపీవో రాము, ఇన్చార్జ్ ఈసి సుప్రజా,టిఏ లు మోతీలాల్, కంప్యూటర్ ఆపరేటర్స్ కళ్యాణి పద్మ,ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు మెట్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు బోధన్ మండల సర్వసభ్య సమావేశం

బోధన్ రూరల్, డిసెంబర్ ప్రభాతవార్త :

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటిసీలు, జెడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్, సహ కార సంఘ అధ్యక్షులు, మండల స్థాయి అధికారులు అంద రూ ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఎంపీపీ బుద్ధె సావిత్రి రాజేశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని కోరారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :

బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి పదో రోజుకు చేరుకున్నాయి. న్యాయవాదులు ముస్కు గంగారెడ్డి, డి.ఆదినారాయణ, పి.శంకర్ లు నేటి దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ దీక్షలను సీనియర్ న్యాయవాది సి.హెచ్.వి.హనుమంతరావు చేతులతో ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మారుతి రావు కన్నా, శేఖర్ బోధన్కర్, గిరిధర్ రాజు, అడ్లూరి శ్రీనివాస్, బాణోత్ రమేష్, నాయక్ సాయిలు, తర్ల శంకర్, అజయ్, ప్రకాష్, అనిల్, గంగాధర్ గౌడ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

పంటలపై రైతులకు అవగాహన

బిక్కనూర్, ప్రభాతవార్త:

మండలంలోని రామేశ్వర్ పల్లి, మోటాట్ పల్లి గ్రామాలలో రైతులకు బుధవారం వ్యవసాయ అధికారులు పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూమిలో బాస్మరాన్ని కలిగించు బ్యాక్టీరియా పద్ధతిని రైతులకు వివరించారు. రైతులు బాసర సంబంధించిన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని వివరించారు. అలాగే పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాధా, వ్యవసాయ విస్తీర్ణ అధి కారులు అభిలేష్, వినోద్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ యువజన సంఘ జిల్లా కార్యదర్శిగా మిద్దెల నరేందర్ గౌడ్

బిక్కనూర్, ప్రభాతవార్త:

తెలంగాణ గౌడ యువజన సంఘం (మోకుదెబ్బ) జిల్లా కార్యదర్శిగా మండలంలోని తిప్పాపుర్ గ్రామానికి చెందిన మిద్దేల నరేందర్ గౌడ్ ను మరియు..జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా భిక్కనుర్ కి చెందిన జేపీ.చంద్ర శేఖర్ గౌడ్ ను జిల్లా గౌరవ అధ్యక్షులు విజయ్ భాస్కర్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు బాలగౌని బాబా గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి మెహర్ బాబాగౌడ్ జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి. జేపీ.చంద్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ మాపై ఉన్నటువంటి నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించినందుకు జిల్లా కమిటీ పెద్దలకు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు..గౌడ సంఘం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

పంచాయతీ కార్మికుడు మృతి

గాంధారి, ప్రభాతవార్త

గాంధారి మండల కేంద్రానికి చెందిన సంగెం అంజయ్య(49) సంవత్సరాలు. సోమవారం గాంధారి నుండి ఎల్లారెడ్డి వెళ్లే దారిలో బానాపూర్ వద్ద ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో బైక్ పై నుండి జారీ రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో కామారెడ్డికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం అంజయ్య మృతి చెందాడు. అంత్యక్రియలలో గాంధారి మండల సర్పంచ్ మమ్మాయి సంజీవులు, పంచాయతీరాజ్ సెక్రెటరీ నాగరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎడపల్లి, ప్రభాతవార్త

ఎడపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికెప్టెన్ కరుణాకర్ రెడ్డిలి గారి ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోధన్ నియోజకవర్గం లో ఎడపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రాజేశ్వర్ పటేల్, ఖాజా ఫయాజొద్దిన్ గారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం తెచ్చిన గొప్ప చరిత్రగల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్రము ఇచ్చినా పార్టీ కాంగ్రెస్ పార్టీ మన కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి మన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజలకోసం పాటుపడేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ స్థాపించి 137 సంవత్సరాలు పూర్తయి 138 సంవత్సరంలోక అడుగిడింద స్సంవత్సరంలోకి అడుగుడిందన్నారు లిసోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, మధు యాష్కి, కరుణాకర్ రెడ్డిలి గారి నాయకత్వంలో పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఇప్పటినుంచే కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో %జుఇ% ఎంపీపీ భాస్కర్ రాజ్, బోధన్ పట్టణ మాజీ కౌన్సిలర్ కాజా ఫయాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్వర్ పటేల్, బుడ్డ పోశెట్టి, %ూాజూ% సొసైటీ డైరెక్టర్ దూపల్లి నీరడి రవికుమార్, బొక్కెన శ్రీనివాస్, రాజశేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జిజ్ఞాస సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ స్థానం

గాంధారి, ప్రభాతవార్త

డిసెంబర్ 27,28 తేదీలలో అగష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస సైన్స్ ఫెయిర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారి విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందారు. విద్యార్థులు మహేష్, అక్షయ్ ప్రదర్శించిన పోర్టబుల్ సీడ్స్ స్టోరేజ్ అండ్ డ్రయ్యర్ ప్రాజెక్టు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టడానికి వర్షం నుంచి కాపాడుకోవడానికి వివిధ రకాల పంట ధాన్యాలను నిలువ చేసుకోవడానికి ఎంతో అనువుగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు గైడ్ టీచర్ గా శంకర్ గౌడ్ వ్యవహరించారు. ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా వెంకటేశ్వర్ గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ స్వామి, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి జిజ్ఞాస సైన్స్ ఫెయిర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారి విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందారు. విద్యార్థులు మహేష్, అక్షయ్ ప్రదర్శించిన పోర్టబుల్ సీడ్స్ స్టోరేజ్ అండ్ డ్రయ్యర్ ప్రాజెక్టు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టడానికి వర్షం నుంచి కాపాడుకోవడానికి వివిధ రకాల పంట ధాన్యాలను నిలువ

చేసుకోవడానికి ఎంతో అనువుగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మహేష్, అక్షయ్ కు 7000 రూపాయలు చెక్ రూపంలో ఇచ్చారు. ఈ ప్రాజెక్టుకు గైడ్ టీచర్ గా శంకర్ గౌడ్ వ్యవహరించారు. ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా వెంకటేశ్వర్ గౌడ్,ఎస్ఎంసి చైర్మన్ స్వామి, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నిరుపేదలకు వంట సామగ్రి, బ్లాంకెట్లు అందజేత

బీబీపేట్, ప్రభాతవార్త: డిసెంబర్ 27,

బీబీపేట్ మండలం కేంద్రంలో మంగళవారం రోజున ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎవరులేని నలుగురు నిరుపేదలకు వంట సామాను, బ్లాంకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నిరుపేదలకు తమ వంతు సహాయ సహా యకారాలు అందిస్తు అండగా నిలుస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు నిరంతరం కొనసాగు తుందన్నారు. ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొంది,పలు సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకోవాలన్నారు. ముఖ్యంగా యువత రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మండల చైర్మన్ బాశెట్టి నాగేశ్వర్,సర్పంచ్ తేలు లక్ష్మీ సత్యనారయణ,ఎంపీటీసీలు దుంప పల్లవి భూమేష్, కొరివి నీరజ నర్సింలు,మండల రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పిడుగు స్వామి,మాజీ ఎంపిటిసి పంపరి శివరాజం,మండల రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు డాక్టర్ రమేశ్ రాజు, వెంకట్రాంరెడ్డి, సాయి, వీరు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటగిరి బారస పార్టీ అధ్యక్షుల జన్మదిన వేడుకలు

కోటగిరి ప్రభాతవార్త

కోటగిరి మండల కేంద్రంలో బారస పార్టీ కన్వీనర్ ఎజాజ్ ఖాన్ జన్మదిన వేడుకలు మండల పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. భారస పార్టీ అధ్యక్షులు ఏజాజ్ ఖాన్ కేక్ కట్ చేసరు. ఈ సదర్భంగా సంబరాలు జరుపుకున్నారు. పార్టీ అధ్యక్షులకు మండల బారస నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలు పుతూ కేక్ తినిపించారు. మండల నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అబ్దుల్ హమీద్, ఎంపీటీసీ ఫారుక్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మాజీ ఏఎంసి చైర్మన్ నీరడి గంగాధర్, చిన్న అరవింద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబుఖాన్, జీఎంకే ట్రేడర్స్ జుబేర్ అహ్మద్, మండల మైనార్టీ నాయకులు షేరు, తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా కేసులో బైండోవర్ ఉల్లంఘన ఏడాది జైలు శిక్ష

కామారెడ్డి ప్రభాతవార్త

మాచారెడ్డి మండలం సోమరిపేట గ్రామానికి చెందిన బానోత్ నీల నాటు సారా తయారు చేస్తుండగా గతంలో పట్టుకొని మాచారెడ్డి తసిల్దార్ ముందు బైండోవర్ చేయగా ఆ బైండ వర్నో ఉల్లంఘించి తిరిగి నాటసార తయారు చేయడంతో మాచారెడ్డి తాసిల్దార్ సంవత్సరం పాటు ఆమెకు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా కామారెడ్డి సర్కిల్ ఎక్సైజ్ సీఐ ఎన్, విజయకుమార్ మాటా డుతూ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎస్ రవీందర్ రాజు ఆదేశాలతో గతంలో నాటు సారా స్థావరాలపై దాడులు జరపడం జరిగిందన్నారు. నాటు సారా తయారు చేస్తూ పట్టుబడిన వారు తిరిగి నాటసార తయారుచేసిన రవాణా చేసిన కటిన చర్యలు తప్పవు అన్నారు.

పెట్రోల్ బంక్‌లో తనిఖీలు

ఎడపల్లి, ప్రభాతవార్త

ఎడపల్లి మండలంలోని సాటాపూర్ గేట్ గోపాల్ రెడ్డి పెట్రోల్ బంకులో వినియేగదారుల ఫిర్యాదు మేరకు కల్తీ పెట్రోల్ ప్ సంబంధిత అధికారులు తనిఖీ చేపట్టారు. ఎడపల్లి లోని ఇద్దరు బైక్ వినియేగదారులు ఈ బంకులో పెట్రోల్ పోసుకోగ ఆగిపోయి అంతరాయం కలగడంతో పెట్రోల్ బంక్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత అధికారులు వచ్చి తనీఖీ చేపట్టారు. బంక్ నిర్వహకులతో, వినియేగదారులతో మాట్లాడి పెట్రోల్ శాంపిల్ లను సేకరించారు. అనంతరం ఒకటి రెండు రోజుల్లో శాంపిల్ లను పరిశీలించి కల్తీ జరిగిందా లేదా తెలుస్తామన్నారు.

మల్యాద్రి రెడ్డికి పితృవియోగం



కోటగిరి, పోతంగాల్ ప్రభాతవార్త

గుండె సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ మృతి చెందిన బాన్సువాడ నియోజక వర్గం భాజపా ఇంచార్జీ మల్యాద్రి రెడ్డి తండ్రీ " అంకిరెడ్డి" . ఆయన పార్థివ దేహాన్ని స్వస్థలం కోటగిరి మండలమ కొత్తపల్లి ప్రజల సందర్శనార్థం పార్థివ దేహాన్ని ఆయన ఇంటిలో ఉంచరు. పలువురు నాయకులు "అంకిరెడ్డి " పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. సాయంత్రం అంతిమ సంస్కారం నిర్వహించారు. గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న "అంకిరెడ్డి" హైదరబాద్ లో చికిత్స పొందుతూ బుదవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారని స్థానికులు వెల్లడించారు. బిజెపి ఇంచార్జ్ మాల్యాద్రి రెడ్డి తండ్రి అంత్యక్రియలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు అరుణతార, నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు బస్వా లక్ష్మి నరసయ్య, బంజారా రాష్ట్ర అధ్యక్షులు బాధ్య నాయక్, ఆరెంజ్ ట్రావెల్స్ సునీల్ రెడ్డి, మెదక్ జితేందర్ రెడ్డి, కోటగిరి మండలలోని ఆయా గ్రామల బిజెపి ఉమ్మడి మండల అధ్యక్షులు కాపుగాడ్ల శ్రీనివాస్, పబ్బ శేఖర్ ,గురునాథ్, సూర్యకాంత్, శివ చరణ్, రవికుమార్, బిజెపి బాన్సువాడ నియోజక వర్గ అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.